

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

ఆదివారం । 24 । మే । 2026


### పుష్కర స్నానాలకు

# కిక్కిరిసిన భక్తులు

- త్రివేణి సంగమంలో భక్తుల రద్దీ
- భక్తుల సౌకర్యమే లక్ష్యం
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**అక్షిత ప్రతినిధి, భూపాలపల్లి:** సరస్వతీ అంత్య పుష్కరాల సందర్భంగా మూడవ రోజు కాళేశ్వరం త్రివేణి సంగమంలో భక్తుల రద్దీ క్రమంగా పెరుగుతోంది. మండుతున్న ఎండను సైతం లెక్కచేయకుండా భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తూ స్వామివారిని దర్శించుకుంటున్నారు. మిగతా.. 2లో



# దేవానంద్ ఇంట్లో అనీషా సోదాలు?

- మాజీ ఎంపీపీ ఈర్ల దేవానంద్ అసమాన ఆస్తులు వంద కోట్ల పై మాటే
- కమీషన్లు.. ముడుపుల దందాలతో దడ
- పోస్టింగ్‌లకు రేటు
- వెంచర్లలో కమీషన్లు
- విచ్చలవిడి అవినీతి
- అక్రమాలకు వత్తాసు
- అవినీతిపై చర్యలకు సిద్ధం
- ఏసీబీ విజిలెన్స్ విభాగాల బలోపేతం
- సివిల్ టాస్క్ ఫోర్స్ సిబ్బందికి బాధ్యతలు
- మండల పరిషత్ నిధుల గోల్ మాల్‌పై మొదలైన దర్యాప్తు
- పటేల్ గూడ పంచాయితీ అక్రమాలపైన రంగంలోకి బృందాలు
- దేవానంద్ అక్రమాస్తులు
- నల్లధనాన్ని అనిషా గుర్తిస్తోంది



**పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి:** అవినీతి నిరోధక దాడులు మరియు ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల విచారణ అమీన్‌పూర్ మాజీ ఎంపీపీ ఈర్ల దేవానంద్ ఇంటిపై జరగనున్నాయని విశ్వసనీయమైన సమాచారం. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని ఆరోపణలున్నాయి. ఈయనపై " అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) విచారణ జరగబోతుందని తెలుస్తోంది. అమీన్పూర్ మండల ప్రజా పరిషత్, పటేల్ గూడ గ్రామపంచాయతీలో భారీగా అవినీతి జరిగిందంటూ ముందు నుంచి ఆరోపణలున్న, కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అధికారంలోకి రాగానే చర్యలకు సిద్ధమైంది. ఈ క్రతువులో అత్యంత కీలకమైన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగాలను బలోపేతం చేసేందుకు కసురత్తు చేస్తోంది. ఇక గత ప్రభుత్వంలో మండల ప్రజా పరిషత్ లో జరిగిన అక్రమాలపై ఏసీబీ దర్యాప్తు మొదలైంది. రూ.కోట్లకు పైగా గోల్ మాల్ చేశారంటూ ఫిర్యాదు అందాయని తెలుస్తోంది. దర్యాప్తు సంబంధిత అధికారులు చేపట్టారు. త్వరలో మండల ప్రజా పరిషత్, పటేల్ గూడ గ్రామపంచాయతీ జరిగిన అవినీతి వ్యవహారాల్లో వాస్తవాలు నిగ్గు తేల్చే పనిలోపడింది. రెండు శాఖల్లో మిగతా.. 2లో

# పండించిన ప్రతి గింజ కొంటాం

### ఐకేపీ సెంటర్ల తనిఖీలో ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:** మిర్యాలగూడ నియోజకవర్గ మాడ్గులపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి



బిఎల్ఆర్ అధికారులతో కలిసి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో అందుబాటులో ఉన్న వసతులు, ధాన్యం కొనుగోలు ప్రక్రియ, తూకాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మిగతా.. 2లో

# వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

### -జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎండదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఎండలో బయట తిరగవద్దని అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని చిన్నారులు వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని ప్రతిరోజు సరిపడ మిగతా.. 2లో



# పారదర్శకంగా విలువల సవరణ

- గడువులోగా భూముల మార్కెట్ విలువల సవరణ


**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్:** భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులను తెలిపారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రాష్ట్రవ్యాప్తంగా భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను వేగవంతం చేయడంపై హైదరాబాద్ నుండి భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డిఎస్ లోకేష్ కుమార్, అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు రెవెన్యూలతో ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. మిగతా.. 2లో



# దేవానంద్ ఇంట్లో అనీషా సోదాలు?

మొదటి పేజీ తరువాయి..

జరిగిన క్రమాలను వెలికి తీసే దిశలో అడుగులు వేస్తోంది. అమీన్‌పూర్‌లో సొంత సామ్రాజ్యాలుగా భావించిన మాజీ ఎంపీపీ దేవానంద్.. 'మేం చేసిందే శాసనం. అధికారులు మేం చెప్పినట్లు వినాలి. మా మాట దాటితే వేటు పడుద్ది'.. అన్నట్లుగా వ్యవహరించారు. విలువైన భూములు, ఆస్తులు, ఉద్యోగుల పోస్టింగ్‌లవంటి




అంశాల్లో వేలు పెట్టారు. కొద్ది 'మంచి అవకాశం... మించిన దొరకదు' అన్నట్లుగా ఆదాయ మార్గాలు వెతుక్కున్నారు. "గతంలో ఉన్నవాళ్లు అడ్డగోలుగా మింగలేదా? మేమూ సంపాదించుకోవద్దా? వచ్చే ఎన్నికల్లో ఖర్చులకు కావొద్దా' అంటూ తమ దందాలను సమర్ధించుకున్నారు.

### లిటిగేషన్ మాంగర్

ఏదో మార్పు తెస్తారనే ఆశతో అమీన్‌పూర్ ప్రజలు ఎన్నికల ముందు ప్రజాప్రతినిధిగా అవకాశం ఇచ్చారు. ఆయన మాత్రం సొంతంగా ఎదిగేందుకు అవకాశాలు వెతుక్కుంటున్నారు. అమీన్‌పూర్ పరిధిలోని విద్యాసంస్థలు, బడా భవనాలపై నిరంతరం పిటిషన్‌లు వేయడం, యాజమాన్యాలను బెదిరించి సెటిల్‌మెంట్ చేసుకోవడం దినచర్యగా పనిచేస్తున్నారు. దీంతో ఆయన్ను లిటిగేషన్ మాంగర్‌గా పిలుస్తున్నారు. సదరు నేతకు ప్రజలు, వ్యాపారవేత్తలు, పార్టీలు అన్న తేడా ఉండదు. సొంతపార్టీ వారిపై కూడా పిటిషన్‌లు పెట్టి వేధించడం సర్వసాధారణం.నిర్మాణ కంపెనీలపై ఇటీవలి కాలంలో వరుసగా పిటిషన్‌లు పెట్టారు. అవి వర్కవుట్ కాకపోవడంతో ఊరు పేరు లేని సంస్థలతో పిటిషన్లు పెట్టించి వేధించడం ప్రారంభించారని తెలిసిన వారు చెబుతున్నారు.ఇక్కడ ఉన్న లీజుదారులు, కంపెనీలపై తరచుగా ప్రభుత్వానికి పిటిషన్‌లు ఇవ్వడం,వాటిని చూపి హైదరాబాద్‌లో సెటిల్‌మెంట్‌కు పిలవడం నిత్యకృత్యంగా మారిందని వర్గాలే చెబుతున్నాయి.

### నోటికి అడ్డే లేదు

అధికారులు, ఉద్యోగులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు అన్న తేడా లేకుండా నోరు పారేసుకున్నారు. నోరు తెరిస్తే చాలు బూతులే. తనకు ఎవరూ ఎదురు చెప్పకూడదని, తను చెప్పిందే వేదంగా అమలు చేయాలంటారు. కాదు కూడదంటే గ్రూప్-1 అధికారికి అయినా తిట్లు తప్పవు. సదరు ప్రజాప్రతినిధికి ప్రజాసేవకన్నా డబ్బుమీదే ధ్యాస ఎక్కువ. తనను కలవాలన్నా, ఏదైనా పనిమీద సిఫారసు లేఖ ఇవ్వాలన్నా, లేఖతో పాటు ఫోన్ చేయాలన్నా సొమ్ము సమర్పించుకోవాల్సిందే. ప్రజలైనా, అధికారులైనా ముడుపులు ఇవ్వాల్సిందే. కలవాలంటే ముందుగా అపాయింట్‌మెంట్ ఇవ్వరు. తొలుత ఆయన అనుచరుడిని కలిసి మాట్లాడుకోవాలి.ఆయనకు కొంత సమర్పించుకోవాలి. ఆయన ఒకే అన్న తర్వాతే దగ్గరకు తీసుకెళ్తారు. ఏదైనా పనిమీద రాయడానికి ఒక రేటు ఉంటుంది.సంబంధిత అధికారికి ఫోన్ చేసి ఫలానా వారు వస్తారని, పనిచేయాలని చెప్పడానికి డబుల్ రేటు.అంతేగాక ఆ పని మీద ప్రభుత్వ ఆఫీసుకు రావాలంటే అందుకు భారీగానే సమర్పించుకోవాలి. ఇప్పటికే పార్టీ కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. సదరు నేత అంటేనే అధికారులు హడలిపోతున్నారు. ఇక బదిలీల్లో ఉద్యోగులను బంతాడుకుంటున్నారు. ఒకే పోస్టుకు నలుగురిని సిఫారసు చేసి, ఆ నలుగురి దగ్గరా వసూలు చేశారని తెలుస్తోంది. ఆ పోస్టు ఎవరికి ఇవ్వాలో తెలియక పైఅధికారులు అయోమయంలో పడేవారని పలువురు బహిరంగ చర్చించుకున్నారు.

### ఆదాయానికి మించిన ఆస్తులు దేవానంద్ సొంతం

అమీన్‌పూర్ మాజీ ఎంపీపీ ఈర్ల దేవానంద్ తన పదవీకాలం సమయంలో అవినీతి సామ్రాజ్యం సృష్టించాడని మండల ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు. తాను ఎంపీపీ ఉన్న సమయంలో ప్రతి పనికి ఓ రేటు ఫిక్స్ చేసి మరి వసూలు చేశారని విమర్శలు ఉన్నాయి. పటేల్‌గూడ గ్రామపంచాయతీలో తన కోడలు సర్పంచిగా.. ఇతను ఎంపీపీగా అడ్డగోలుగా సంపాదించారని పలువురు తెలుపుతున్నారు. కృష్ణారెడ్డి పెట్, పటేల్ గూడెం, వార్డ్ కార్యాలయం పరిధిలో రూ. 100 కోట్లకు పైనే అక్రమ ఆస్తులు సంపాదించారని తెలుస్తోంది. దానికి సంబంధించిన పూర్తి దస్తావేజులు అందుబాటులో కూడా ఉన్నాయి. మాజీ ఎంపీపీ పై అనీషా అధికారులు త్వరలో తన ఇంటిపై ఆదాయానికి మించిన ఆస్తుల విషయంలో సోదాలు నిర్వహించబోతున్నట్లు తెలుస్తోంది.

# పుష్కర స్నానాలకు కిక్కిరిసిన భక్తులు

మొదటి పేజీ తరువాయి..

అంత్య పుష్కరాలకు ఆర్టీసీ బస్సుల్లో వచ్చే భక్తుల సౌకర్యార్థం బస్టాండ్ నుండి పుష్కర ఘాట్ వరకు ఉచిత షటిల్ సర్వీసులు ఏర్పాటు చేయడంతో భక్తులు సులభంగా ఘాట్లకు చేరుకుంటున్నారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం భక్తులు కాళేశ్వరం ప్రధాన ఆలయాన్ని సందర్శించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారికి అభిషేకాలు నిర్వహిస్తున్నారు. అనంతరం శుభానంద







దేవి, సరస్వతి మాతలను దర్శించుకుంటున్నారు.

ప్రతిరోజూ నిర్వహిస్తున్న స్వామివారి కల్యాణం, ప్రత్యేక హోమాలలో భక్తులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.సరస్వతి ఘాట్ వద్ద సాయంత్రం నిర్వహించే సరస్వతి నవరత్న మాలా హారతి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. హారతి అనంతరం సాంస్కృతిక కళా ప్రదర్శనలు, పండితుల ప్రవచనాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి.

వివిధ ప్రాంతాల నుండి స్వామీజీలు విచ్చేసి ప్రవచనాలు అందించడంతో భక్తుల రాక మరింతగా పెరుగుతోంది. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మంచినీటి సరఫరా, చలువ పందిళ్లు, మిస్ట్ ఫాగ్ స్ప్రింక్లర్లు ద్వారా నీటి జల్లులు పడేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం ద్వారా భక్తులు సేదతీరుతున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసి పుష్కరాలను విజయవంతంగా నిర్వహిస్తోంది.

# పారదర్శకంగా విలువల సవరణ

మొదటి పేజీ తరువాయి..

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..



ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌ను బట్టి ఎక్కడా ప్రజలకు ఇబ్బంది కలగకుండా, అదే సమయంలో ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఈ సవరణలు ఉంటాయని పేర్కొన్నారు. అంతకుముందు భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్నా మార్కెట్ డిమాండ్, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా మే 28 నాటికి మార్కెట్ విలువల సవరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ మార్కెట్ ధరలను నిశితంగా పరిశీలించి, ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా శాస్త్రీయంగా ఈ విలువలను ఖరారు చేయాలని సూచించారు. రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోగా నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పండించిన ప్రతి గింజ కొంటాం

మొదటి పేజీ తరువాయి..

కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన స్థానిక రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం



ఎల్లప్పుడూ రైతుల పక్షపాతేనని, నియోజకవర్గంలోని రైతులు పండించిన ప్రతి గింజనూ మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఐకేపీ సెంటర్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఎవరైనా సరే, తరుగు పేరుతో కటింగ్ చేసి రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం నిర్ణీత తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. తూకాల విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డిఓ ఎస్. రమణా రెడ్డి, తహసీల్దార్ ఎస్. సరోజ పావని, ఐకేపీ ఏపీఎం, ఐకేపీ సీసీలు, వీఓఏలు, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

మొదటి పేజీ తరువాయి..

త్రాగునీరు తీసుకోవాలని వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు టోపిని సన్నని లేత రంగు కాటన్ వస్త్రాలను దరించాలని ద్విచక్ర వాహనాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని సూర్యుని కిరణాలు శరీరంపై నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చున్నారు. అధిక మాంసకృత్తులు కలిగిన ఆహారాన్ని నిల్వ ఆహారాన్ని తినవద్దని నిలిపి ఉంచిన వాహనంలో పిల్లలను లేదా పెంపుడు జంతువులను వదిలివేయవద్దని వాహనం లోపల ఉష్ణోగ్రత పెరిగి ప్రమాదకరంగా మారవచ్చని అన్నారు.

అధిక చమట దాహం బలహీనత తల తిప్పడం, కండరాలు పట్టేయడం వంటి లక్షణాలు వున్నచో వడదెబ్బగా భావించి సమీప ఆరోగ్య కేంద్రం తీసుకెళ్లాలని అవసరమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు



# పదోన్నతులతోపాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్, అక్షిత బ్యూరో:** పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ సిటీ ఆర్మ్డ్ రిజర్వు విభాగంలో హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన బి. రాజేందర్ ప్రసాద్, కే రమణ చారి శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ అధికారులు అప్పగించిన పనులను సమర్థవంతంగా నిర్వర్తించాలని పేర్కొన్నారు. అనంతరం పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లకు సీపీ చేతుల మీదుగా పదోన్నతి చిహ్నాన్ని యూనిఫారంపై అలంకరించారు

# గ్రామ దీపికల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### గ్రామ దీపికలకు కనీస వేతనం 20000 ఇవ్వాలి

### ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు డిమాండ్

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**

సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో తాహసీల్దార్ కార్యాలయం దగ్గర రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్న గ్రామ దీపికలకు సిఐటియు జిల్లా కోశాధికారి చలమాల విఠ్రలావు, సిఐటియు జిల్లా




కమిటీ సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు గ్రామ దీపికల జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెకు మద్దతు తెలియజేసి వాళ్ళ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు సేవలందిస్తున్న గ్రామ దీపికల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. గ్రామస్థాయిలో అనేక బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పటికీ గ్రామ దీపికలకు తగిన వేతనాలు, ఉద్యోగ భద్రత, సంక్షేమ సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు.

గ్రామాల్లో ప్రజలకు ప్రభుత్వ పథకాల సమాచారం అందించడం, సర్వేలునిర్వహించడం, వివిధ శాఖల పనుల్లో సహకరించడం వంటి కీలక బాధ్యతలు గ్రామ దీపికలు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. అయితే వారికి కనీస వేతనం కూడా అందకపోవడం బాధాకరమన్నారు. గ్రామ దీపికలకు కనీస వేతనం అమలు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేసి, పని ఒత్తిడిని తగ్గించే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ?

ఈ కార్యక్రమంలో సిఐటియు సత్తుపల్లి రూరల్ కన్వీనర్ కావూరి వెంకటేశ్వరరావు సంతోష్ ట్.సరోజినీ, కే.సుజాత, స్రవంతి, జామున, రాణి, జమలమ్మ, ధనలక్ష్మి,కృష్ణవేణి. చిట్టెమ్మ,ముంతాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలి

### మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్‌కి వినతిపత్రం అందజేసిన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్ సెక్యూరిటీ కార్మికులు



**పెద్దపెల్లి, అక్షిత ప్రతినిధి:** రామగిరి మండలం రత్నాపూర్‌లోని మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీలో పనిచేస్తున్న సెక్యూరిటీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ తొట్ల తిరుపతి యాదవ్ గారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు తమ సమస్యలను వివరించారు. తమకు రావలసిన వీడిఏ. బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. కాలేజీలో మ్యాన్ పవర్ తక్కువగా ఉండటంతో విధుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అలాగే ఖాళీ పోస్టులను పూర్తిగా భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో కార్మికుడు డ్యూటీకి రాలేకపోతే "మ్యూచువల్ డ్యూటీ" అవకాశం కల్పించాలని కోరారు. అనంతరం తిరుపతి యాదవ్ గారు మాట్లాడుతూ కార్మికుల లిన్యాయమైన సమస్యలను తెలంగాణ రాష్ట్ర ఐటీ ఄ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో ఐఎన్టియు నాయకులు వెంకన్నతో పాటు జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్ సెక్యూరిటీ కార్మికులు పాల్గొన్నారు.

రామగిరి మండలం రత్నాపూర్‌లోని మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీలో పనిచేస్తున్న సెక్యూరిటీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు తమ సమస్యలను వివరించారు. తమకు రావలసిన వి. డి. ఏ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. కాలేజీలో మ్యాన్ పవర్ తక్కువగా ఉండటంతో విధుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అలాగే ఖాళీ పోస్టులను పూర్తిగా భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో కార్మికుడు డ్యూటీకి రాలేకపోతే "మ్యూచువల్ డ్యూటీ" అవకాశం కల్పించాలని కోరారు. అనంతరం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన సమస్యలను తెలంగాణ రాష్ట్ర ఐటీ & పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఐఎన్టియు నాయకులు వెంకన్నతో పాటు జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్ సెక్యూరిటీ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలోనే నిజమైన అభివృద్ధి సాధ్యం

### - ఎమ్మెల్యే రేవూరి

**వరంగల్, అక్షిత బ్యూరో:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ బొల్లికుంట గ్రామంలో రూ.60 లక్షల నిధులతో చేపడుతున్న కూడలి అభివృద్ధి పనులు, సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,హన్మకొండ జిల్లా కలెక్టర్,ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, జీడబ్ల్యూఎంసీ మాజీ మేయర్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, పట్టణాల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

అనంతరం ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో



పాల్గొని లబ్ధిదారులను శాలువాలతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జొన్న కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపడతాం

### - కలెక్టర్ భవేశ్ మిశ్రా

### రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు పూర్తి చేస్తాం

### భైంసాలో సమీక్ష సమావేశంలో అధికారులకు ఆదేశాలు

**నిర్మల్ అక్షిత బ్యూరో, మే 23:**

జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోలు ప్రక్రియను ఎటువంటి ఆటంకాలు లేకుండా పకడ్బందీగా చేపడతామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. శనివారం భైంసా పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తో కలిసి జొన్న పంట కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు పంట అమ్మకాల విషయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు, పూర్తయిన కొనుగోళ్లు, ఇంకా కొనుగోలు చేయాల్సిన పంట వివరాలను అధికారులతో సమీక్షించారు. అన్ని కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసి, సరిపడినంత మంది హమాలీలు, లారీల ద్వారా కొనుగోలు ప్రక్రియ కొనసాగిస్తున్నట్లు వివరించారు.

ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ రైతులు పంట అమ్మకాల సమయంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోదాములకు తరలించేలా చర్యలు



తీసుకోవాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. భైంసా డివిజన్ పరిధిలో మండలాల వారీగా పంటల కొనుగోలు వివరాలను తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనంద్ రావు పటేల్, భైంసా డివిజన్ తహసీల్దార్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్లపై తక్షణమే చర్య తీసుకోవాలని అధికార్లకు విజ్ఞప్తి

### బి.జె.పి ప్రధానకార్యదర్శి బ్యాటరీ రాజు

**మాగనూర్ /క్రిష్ణ అక్షిత న్యూస్:** ఓబ్లాపూర్వాగు,దాసర్పల్లి వాగు నుండి అక్రమంగా ఇసుకను తిప్పర్ల ద్వారా అనునిత్యం తరలిస్తున్నా పట్టించుకోని పోలీసులు, కనీసం ఇసుక తిప్పార్లపై టారపొలిన్ కవర్ కూడా కప్పకుండ రోడ్డుపై వెళుతుంటే,రోడ్డుపై వెళుతున్నా ద్విచక్ర వాహన దార్ల కళ్ళలో ఇసుక రేణువులు పడి ప్రమాధాలకు గురవుతున్నారు. ఎలాంటి అనుమతులు లేని తిప్పర్లు కూడా పోలీస్ అధికార్ల ముందే వెళుతున్నా పట్టించుకోవడం లేదు,అక్రమ ఇసుక రావణా చేస్తున్న డిప్పర్ డ్రైవర్లు అతివేగంతో నడపడంచేత ప్రయాణికులు బయపడుతున్నారు. డ్రైవర్లకు అతివేగం గురించి మాట్లాడితే దాడికి పాలుపడుతున్నారని ప్రజలు వాపోతున్నారు.

కాబట్టి తక్షణమే అధికార్లు స్పందించి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిపర్లపై కేసు పెట్టి,సీజు చేయాల్సిందిగా ఆయన అధికార్లకు విజ్ఞప్తి చేసాడు.








# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవు

### జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

### రోడ్డు ప్రమాదాల నివారణకే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

### మద్యం సేవించి వాహనాలు నడుపుతే జరిమానాలు, జైలు శిక్షలు తప్పవు.

**రాజన్న సిరిసిల్ల, అక్షిత:** శుక్రవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన 85 మందిపై , మద్యం సేవించి వాహనాలు నడిపిన 50 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజాశాంతి భద్రతలు, రోడ్డు ప్రమాదాల నివరణయే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం , మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తోందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే ప్రాంతాలపై నిరంతరం నిఘా ఉంచుతున్నామని, అందులో భాగంగానే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రత్యేకంగా రాత్రి సమయాల్లో లైటింగ్ తక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి అక్కడ మరింత సమర్థవంతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని,ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పరిధిలో ప్రతి రోజు వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుదని మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటుగా కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని తెలిపారు.

# కాళేశ్వరంలో వడదెబ్బతో వ్యక్తి మృతి

**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాల్లో విషాద ఘటన చోటుచేసుకుంది. భారీ ఎండలు,ఉక్కపోత మధ్య వడదెబ్బ కారణంగా ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన కలకలం రేపింది.



కాళేశ్వరంలోని ఇప్పల బోర్ సమీపంలో ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు.సంఘటన స్థలానికి చేరుకున్న వైద్య సిబ్బంది వ్యక్తిని పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.వడదెబ్బ కారణంగానే వ్యక్తి మృతి చెందినట్లు అనుమానిస్తున్నారు..పుష్కరాలకు భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. తాగునీరు ఎక్కువగా తీసుకోవడం, ఎండలో ఎక్కువసేపు తిరగకుండా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు..

# డాక్టరేట్ పొందిన డాక్టర్ చెగ్గం సుస్మితను అభినదించిన టుంగుటూరి రాజేష్ ఖన్నా

**కాశీబుగ్గ ,అక్షిత న్యూస్:** రంగశాయిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులురాలిగా పనిచేస్తున్న చెగ్గం సుస్మిత గంగపుత్ర కాకతియ విశ్వ



విద్యాలయం అర్ధ శాస్త్ర విభాగంలో మత్యకారుల జివన పరిస్థితుల పై ఒక అధ్యయనం అనే అంశం పై డాక్టర్ స్వరూప రాణి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకుగాను కాకతియ విశ్వ విద్యాలయం నుండి డాక్టరేట్ పొందిన సందర్భంగా తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర చెగ్గం సుస్మిత గంగపుత్రకు అభినందనలు తెలిపారు . ఈ సందర్భంగా తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచూ చెగ్గం సుస్మిత గంగపుత్ర సాంప్రదాయ మత్యకార గంగపుత్ర కులంలో జన్మించి అధ్యాపక వృత్తిలో కొనసాగుతూ మత్యకార స్థితి గతుల అధ్యయనం పై పరిశోధనకు గాను డాక్టరేట్ పొందడం అభినందనీయమంటూ రానున్న రోజులలో ప్రతిభ కలిగిన నిరుపేద గంగపుత్ర విద్యార్థుల విద్యవికాసానికి కృషి చేయాలన్నారు.



# రైస్ మిల్లర్లు ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### చిట్యాల సబ్ ఇన్‌స్పెక్టర్ పోచంపల్లి సతీష్

**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి**

రైస్ మిల్లుల యాజమాన్యాలు పోలీస్ శాఖకు, ప్రభుత్వానికి సహకరించాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ హెచ్చరించారు..

శనివారం చిట్యాల మండలంలోని పలు రైస్ మిల్లులను ఎస్సై సతీశ్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మిల్లుల వద్ద జరుగు తున్న ధాన్యం అన్‌లోడింగ్ పనులను, లారీల రాకపోకలను పరిశీలించారు.రైస్ మిల్లర్లు,హమాలీలతో ఎస్ఐ మాట్లాడారు.ఈ సందర్భంగా మిల్లర్లకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.?ధాన్యం లోడింగ్,అన్‌లోడింగ్ పనులలో ఆలస్యం కాకుండా ఉండేందుకు



తక్షణమే అదనపు హమాలీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు..మిల్లుల వద్ద ధాన్యం ట్రాక్టర్లు,లారీలు ఎక్కువ సమయం వేచి ఉండటం వల్ల రైతులపై అదనపు భారం పడుతోంది.

కాబట్టి ఏ రోజు ధాన్యం ఆ రోజే త్వరితగతిన అన్‌లోడ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు..ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, ధాన్యంతో మిల్లుల వద్దకు వచ్చే రైతులు ఇబ్బంది పడకుండా నీడ కోసం ఏర్పాట్లు చేయాలని,చల్లని త్రాగునీటి సౌకర్యాన్ని తప్పనిసరిగా కల్పించాలన్నారు.. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,రైస్ మిల్లుల ప్రతినిధులు పాల్గొన్నారు..




# ఓరుగల్లు అభివృద్ధికి భారీ మొత్తంలో నిధులు విడుదల

### హనుమకొండ జిల్లా బిజెపి అధ్యక్షుల కొలను సంతోష్ రెడ్డి

### దర్గా సొసైటీ డైరెక్టర్ రాజ్ కుమార్ యాదవ్

**కాజీపేట్, అక్షిత న్యూస్:**

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యుసిఎఫ్) స్కీంలో భాగంగా ఓరుగల్లు అభివృద్ధికి 4500 కోట్లపై చిలుకు నిధులు మంజూరు చేసిన సందర్భంగా శనివారం అదాలత్ జంక్షన్‌లో హనుమకొండ బిజెపి జిల్లా అధ్యక్షుల కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానమంత్రికి జిల్లా పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ ఇన్చార్జి కాళీ ప్రసాద్, కాజీపేట ఫ్యాక్స్ డైరెక్టర్ కాయిత రాజ్ కుమార్ యాదవ్, 62వ డివిజన్ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ సామిల్ టింబర్ డిపో ఓనర్స్ అధ్యక్షులుగా చెన్నమల్లు నరసింహాచారి ఏకగ్రీవ ఎన్నిక

**కోదాడ అక్షిత ప్రతినిధి:**

కోదాడ లోని శ్రీ వెంకటేశ్వర సామిల్, టింబర్ డిపోలో గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి. అనిల్ అధ్యక్షతన సామిల్ టింబర్ డిపో ఓనర్స్ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. సమావేశ అనంతరం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షులు అనిల్ తెలిపారు.



ది కోదాడ సామిల్ , టింబర్ డిపో ఓనర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా చెన్నమల్లు నరసింహాచారి, ప్రధాన కార్యదర్శిగా కొల్లూరి వేణు , కోశాధికారిగా గొల్లపల్లి బాలకృష్ణ ను ఎన్నుకోవడం జరిగినదని వారు తెలిపారు అదేవిధంగా

కార్యవర్గ సభ్యులుగా . పమ్మి.ఉపేందర్ చారి, కె శంకర్. డి.లక్ష్మణ్, డి.భరత్ పటేల్,ఇ. శివ,డి.రంజిత్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి అనిల్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు సామిల్ యజమానులకు అందుబాటులో ఉండి వాళ్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని అందరి మన్ననలు పొంది మంచి పేరు సంపాదించుకోవాలని కోరారు అదేవిధంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు చెన్నమల్లు నరసింహ చారి మాట్లాడుతూ సామిల్ యజమానులకు అందుబాటులో ఉంటానని వాళ్ళ ఎదుర్కొంటున్న సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే దశలో కృషి చేస్తానని, సంఘానికి మంచి పేరు తీసుకొస్తానని అన్నారు, నా ఎన్నికకు సహకరించిన పెద్దలకు చిన్న లకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో కె.శ్రీనివాస్,సుభాని., జగదీష్, మేళ్ళచెరువు. అనిల్, భాను, తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కౌన్సిలర్ యాదగిరి

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల మున్సిపాలిటీ మాలిపురంలో ఇందిరా క్రాంతి పథకం (ఐకెపి) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తిరుమలగిరి మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ తిరుమణి యాదగిరి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఇందిరా క్రాంతి పథకం ద్వారా నిర్వహిస్తున్న సభ్యులను ధాన్యం కొనుగోలు ప్రక్రియ, తూకం విధానం, నిల్వ ఏర్పాట్లు, రవాణా సౌకర్యాలు, రైతులకు అందిస్తున్న సేవలను సమీక్షించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న సభ్యులు సమన్వయంతో పని చేయాలని కౌన్సిలర్ తిరుమణి యాదగిరి సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, రైతులకు చెల్లింపులు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కేంద్రం నిర్వాహకులకు ఆదేశించారు. కేంద్రానికి వచ్చిన రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.



మండలంలో మాలిపురం ఐకెపి సెంటర్ లో అత్యధికంగా 52 లారీలు ఎత్తి మండలంలో నెంబర్ వన్ స్థానంలో నిలిపినందున ఐకెపి సిబ్బంది అయినా శారద, విమలను గౌరవించి మెచ్చుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరా క్రాంతి పథకం కొనుగోలు కేంద్ర ప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు జంపాల బిక్షం, మామిడాల వెంకటేశ్వర్లు, పోతరాజు ప్రవీణ్, నక్కల నరేందర్, పంగ బిక్షపతి, ఎనగందుల రవి, ఇరుకుల వాసు, సోమకృష్ణ, హరికిషన్, కేసిడి సోమిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ శివ రామకృష్ణను పరామర్శించిన టీయూడబ్ల్యూజే నేతలు

### త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన జర్నలిస్టు సంఘ ప్రతినిధులు

**నిర్మల్ అక్షిత బ్యూరో, మే 23:** నిర్మల్ పట్టణంలోని రమేష్ రెడ్డి మల్టీ స్పెషలిటీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రిపోర్టర్ శివ రామకృష్ణను శనివారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే–ఐజేయూ) నిర్మల్ జిల్లా నాయకులు పరామర్శించారు. హాస్పిటల్‌కు వెళ్లిన యూనియన్ ప్రతినిధులు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, అందుతున్న వైద్య సేవలపై వైద్యులతో మాట్లాడారు. శివ రామకృష్ణ త్వరగా కోలుకుని తిరిగి సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కొండూరు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ యోగేష్, జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మల అశోక్, సంయుక్త కార్యదర్శి సట్ల హనుమంతులు పాల్గొన్నారు. అలాగే జిల్లా కమిటీ సభ్యులు



రవికుమార్, సాయిరాజ్ గౌడ్, గంగాధర్, గంగారం తదితరులు కూడా శివ రామకృష్ణను పరామర్శించి ధైర్యం చెప్పారు.



# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కొటూరి గ్రామంలో ఏర్పాట్ల పరిశీలన

### ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం, హెలిప్యాడ్, పార్కింగ్ స్థలాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ నితికా పంత్

**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి:** జూన్ 2న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కెరమెరి మండలం కొరారి గ్రామ పంచాయతీ ఫరిదిలోని కొత్తగూడ గ్రామంలో జిల్లా ఎస్పీ నితికా పంత్, జిల్లా అదనపు కలెక్టర్ యువరాజు మార్మాట్ సంబంధిత అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమ స్థలాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణపై అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి రాక దృష్ట్యా ఏర్పాటు చేయనున్న హెలిప్యాడ్ ప్రాంతాన్ని కూడా పరిశీలించి భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ స్థలాలు, రహదారుల మరమ్మతులు, తాగునీరు, విద్యుత్, బారికేడింగ్, ట్రాఫిక్ మళ్లింపు వంటి అంశాలపై శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ పర్యటనలో ఆసిఫా బాద్ డీఎస్పీ అశోక్‌తో పాటు పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖల అధికారులు పాల్గొన్నారు.





www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY








# మొబైల్ ఫోన్ పోయిన, చోరికి గురైనా సిఇఐఆర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన 117 మొబైల్ ఫోన్లను (సుమారు 23 లక్షల విలువ) బాధితులకు అందజేత.**

**సైబర్ మోసాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్**

**జగిత్యాల అక్షితబ్యూరో:** సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సిఇఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరి గురైన 117 మొబైల్ ఫోన్లను (సుమారు 23 లక్షల విలువ గలవి) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సిఇఐఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. సిఇఐఆర్ వెబ్ సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్ స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఒక రిజర్వ్ ఎస్సై, హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుల్ లతో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సిఇఐఆర్ పోర్టల్ ప్రారంభమైన నాటి నుండి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1838 (3,67,60,000 లక్షల విలువగల) ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత ఆధారం గుర్తించి నష్టాన్ని కాజేస్తున్నారు. ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. దొంగిలించిన ఫోన్లను నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ సిఇఐఆర్ వెబ్సైట్లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. అదే విధంగా ఎవరైనా సెకండ్ హ్యాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా ఐయంఇఐ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలి తద్వారా అట్టి ఫోన్ ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుంది అన్నారు. అదే విధంగా ఎవరికైనా సెల్‌ఫోన్‌లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లో రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సిఇఐఆర్ టీం ను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డ్ అందజేశారు.




**సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

పెరిగిన సాంకేతిక పరిజ్ఞానికి అనుగుణంగా సైబర్ మోసగాళ్లు వివిధ రూపాల్లో ప్రజలను బురిడి కొట్టించి డబ్బులు దండుకుని మోసాలకు పాల్పడుతున్నారని ఇలాంటి వాటిపై అందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫేక్ ఫోన్‌కాల్స్‌కు స్పందించక పోవడమే మంచిదని, ఇంటర్నేషనల్ కాల్స్, కొత్త నంబర్ల నుంచి ఫోన్ వస్తే అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అజ్ఞాత వ్యక్తుల కు ఎలాంటి వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని సూచించారు. ఒకవేళ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నంబర్ 1930 ఫోన్ చేయాలని కోరారు. లేదంటే స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా బాధితులు తమ యొక్క ఫోన్ పోయినా విధానాన్ని వారు ఫోన్ పోయినప్పుడు అవలంబించిన విధానాన్ని తెలియజేశారు. సాంకేతికతను ఉపయోగించి పోయిన సెల్ ఫోన్ లను తిరిగి కని పెట్టి తమకు ఇచ్చినందుకు బాధితులు ఎస్పీ కి చాలా ఆనందంతో కృతజ్ఞతలు తెలిపారు.

తండ్రి కానుకగా ఇచ్చిన మొబైల్‌ను ట్రేస్ చేసి బాధితురాలికి అందజేత: రచన తన తండ్రిగారు పుట్టినరోజు కానుకగా ఇచ్చిన మొబైల్ ఫోన్‌ను అనుకోకుండా పోగొట్టుకుంది. ఫోన్ కోసం ఎంత వెతికినా దొరకకపోవడంతో ఆమె వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేసింది. ఫిర్యాదుపై వెంటనే స్పందించిన పోలీసులు, మొబైల్ ఫోన్‌కు సంబంధించిన IMEI వివరాలను సేకరించి CEIR పోర్టల్‌లో నమోదు చేశారు. అనంతరం సాంకేతిక ఆధారాల సహాయంతో ట్రాకింగ్ నిర్వహించి ఆ మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చేసి రికవరీ చేశారు. రికవరీ చేసిన మొబైల్ ఫోన్‌ను బాధితురాలు రచనకు తిరిగి అందజేయగా, తన తండ్రి ప్రేమతో ఇచ్చిన అమూల్యమైన కానుకను తిరిగి పొందడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సహకరించిన పోలీసు అధికారులు మరియు CEIR టీంకు రచన కృతజ్ఞతలు తెలిపారు.

**దేవాలయంలో దొంగిలించిన మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చేసి బాధితురాలికి అందజేత:**

మంజుల తన కుటుంబ సభ్యులతో కలిసి దేవాలయానికి వెళ్లిన సమయంలో ఆమె మొబైల్ ఫోన్‌ను గుర్తుతెలియని వ్యక్తి దొంగిలించారు. ఫోన్ కనిపించకపోవడంతో జరిగిన విషయాన్ని గుర్తించిన మంజుల వెంటనే మొబైల్ ఫోన్ IMEI నంబర్‌ను CEIR పోర్టల్‌లో నమోదు చేసి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై స్పందించిన CEIR టీం సాంకేతిక ఆధారాల సహాయంతో మొబైల్ ఫోన్ ట్రాకింగ్ ప్రారంభించింది. అనంతరం ఆ మొబైల్ ఫోన్ ను ట్రేస్ చేసి రికవరీ చేసి బాధితురాలు మంజుల కు తిరిగి అందజేశారు.

**రోడ్డు ప్రమాదంలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చేసి బాధితుడికి అందజేత :**

వరుణ్ కుమార్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఆ ప్రమాదంలో ఆయన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నారు. అనంతరం బాధితుడు తన మొబైల్ ఫోన్ ఐయంఇ నంబర్‌ను సిఇఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై స్పందించిన పోలీస్ సిఇఐఆర్ టీం వెంటనే ట్రాకింగ్ ప్రారంభించి, సాంకేతిక ఆధారాల సహాయంతో మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చేసి రికవరీ చేశారు. అనంతరం ఆ మొబైల్ ఫోన్‌ను బాధితుడు వరుణ్ కుమార్‌కు తిరిగి అందజేశారు.

ఈ యొక్క అదనపు ఎస్పీ చేతన్ నితిన్, ఐపీఎస్, సైబర్ క్రైమ్ ఎస్.ఐ దినేష్, సిఇఐఆర్ టీం హెడ్ కానిస్టేబుల్ మహుముద్, కానిస్టేబుల్ అజర్, అనూష, ప్రశాంత్, పాల్గొన్నారు.



# కల్వకుర్తిలో కార్మికుల సంక్షేమ బోర్డు ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**సహాయ కార్మిక అధికారి మహేందర్ రావు**

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి పట్టణంలో తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణరంగ కార్మికుల సంక్షేమ బోర్డు, ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం చేసినట్లు కల్వకుర్తి సహాయ కార్మిక అధికారి మహేందర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమ బోర్డు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు ప్రయాణికులు కార్మికులు దాహం తీర్చుకునేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్క కూలీలు కార్మికులు ప్రయాణికులు చల్లటి నీరు త్రాగాలని ఎండలు విపరీతంగా ఉండడంతో ఎప్పటికప్పుడు దాహం తీర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎంపీడీవో మరియు కార్మిక శాఖ జూనియర్ అసిస్టెంట్ సప్తగిరి తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్‌ను నిషేధించి పర్యావరణాన్ని కాపాడుకుందాం

**జగిత్యాల అక్షితబ్యూరో:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జాతీయ హరితదళం మరియు తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు 99 రోజుల పర్యావరణ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధరూర్ కాలనీ లో కొనసాగుతున్న వేసవి శిబిరం లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా విద్యార్థులకు పర్యావరణ విద్య పై అవగాహన చిత్ర లేఖన పోటీలు నిర్వహించారు. అనంతరం జిల్లా హరితదళం కో-ఆర్డినేటర్ మచ్చ





రాజశేఖర్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడడం ప్రతి పౌరుని బాధ్యత అని మొక్కలు నాటడం, ప్లాస్టిక్ నిషేధం, నీరు-విద్యుత్ పొదుపు చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. అలాగే ఒక్కో విద్యార్థి తమ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను విద్యార్థులకే అప్పగిస్తున్నట్లు తెలిపారు. అనంతరం చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ పక్షాన ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు ఆనందరావు, ఉపాధ్యాయులు శ్రీదేవి, ప్రభాకర్, సమ్మర్ క్యాంప్ వాలంటీర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రాలకు వాహనాల సంఖ్యను పెంచాలి

### లోడింగ్, అన్ లోడింగ్ మరింత వేగంగా చేయాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ధాన్యం కొనుగోలు ప్రక్రియపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్

**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరం ఉన్న చోట వాహనాల సంఖ్యను మరింత పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.



ధాన్యం సేకరణ, తూకం వేసిన బస్తాల తరలింపు, వాహనాలు, హమాలీల సంఖ్య పెంచడం, మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయడం, తదితర అంశాలపై శనివారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఆయా కొనుగోలు కేంద్రాల్లో సిద్ధంగా ఉన్న ధాన్యం బస్తాల తరలింపునకు ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చేలా చూడాలని జిల్లా రవాణా శాఖ అధికారి ని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్, అపరెల్ పార్క్, గోదాములు, రైస్ మిల్లుల్లో అన్ లోడింగ్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, హమాలీల సంఖ్య పెంచాలని సూచించారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, సేవలు అందించాలని ఆదేశించారు. ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# ఏఆర్ సిబ్బంది అప్రమత్తత, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేయాలి

### - ఏఆర్ ఏసీపీ ప్రతాప్

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** ప్రజాప్రతినిధులు, వీఐపీల భద్రతతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో పీఎస్ఓలు, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది అత్యంత అప్రమత్తత, క్రమశిక్షణ, అంకితభావంతో పని చేయాలని కరీంనగర్ ఏఆర్ ఏసీపీ ప్రతాప్ ఆదేశించారు. శనివారం కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని ఆయన కార్యాలయంలో ఏఆర్ సిబ్బందితో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ ప్రతాప్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రామాణిక విధానాలు ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. విభాగాల వారీగా ఆయన సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. వీఐపీల భద్రతనే ప్రథమ కర్తవ్యంగా భావించాలని, ఆయుధాల నిర్వహణ, రూట్ చెకింగ్, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని, వీఐపీల ప్రయాణ ప్రణాళికల గోప్యతను ఖచ్చితంగా పాటించాలన్నారు. బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ సాంకేతిక పరి జ్ఞానం, మానసిక దృఢత్వం, సమయ స్ఫూర్తితో పనిచేయాలి. ఈ విభాగంలో జరిగే చిన్న పొరపాటైనా తీవ్ర పరిణామాలకు దారితీసే అవకాశం ఉన్నందున అత్యంత జాగ్రత్త వహించాలన్నారు. డాగ్ స్క్వాడ్ హ్యాండ్లర్లు తమ శునకాల పట్ల ప్రేమ, ఓపికతో వ్యవహరిస్తూ వాటి ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టాలి.





హ్యాండ్లర్ మెదడు- కుక్క ముక్కు సమన్వయంతోనే ఆపరేషన్లు విజయవంతమవుతాయని తెలిపారు. వృత్తి నైపుణ్యం, క్రమశిక్షణే విజయానికి మూలమని, ప్రజల భద్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఏసీపీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రిజర్వు ఇన్స్పెక్టర్ ,అడ్మిన్ రజినీకాంత్, ఆర్ఎస్సైలు నీలవేణి రాజు, కార్తీక్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు

**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు పట్టణ కేంద్రంలోని స్థానిక సుభాష్ సెంటర్ వద్ద పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.



అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా డీసీసీ కార్యదర్శి కొత్తపల్లి అబ్రహం కుమార్, డిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి గుండాల నరసింహ, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కందిమల్ల గోపాల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ గరిక సత్యనారాయణ, భమిటిక శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టే సంతోష్,పిట్ట రామ్ రెడ్డి,ఉపసర్పంచ్ మోటే రమేష్, మోటే మహేష్, ఎండి నాసర్, సాల్వేరు అశోక్, దిండిగల సత్తయ్య,వనం చంద్రశేఖర్, సంగిశెట్టి సుదర్శన్,అయ్యాడపు నర్సిరెడ్డి,ఎండి అక్రమ్, గోదాసు శ్రీమన్నారాయణ, బత్తుల నవీన్ ఎ పరమేశ కుమార్, కొండ శేఖర్, గోగు హరిబాబు, నక్క యాదయ్య, మల్లం మల్లేష్,ఎండి రిజ్వాన్, ఎండి జానీ, చింతల కృష్ణ, చల్ల సత్య ప్రకాష్, మధ్యపురి ఐలయ్య, మేడి శంకరయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఇతర రాష్ట్రాల కార్మికుల వివరాల నమోదు ప్రక్రియ ప్రారంభం...

**కరీంనగర్, అక్షిత బ్యూరో:**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయడానికి ఇతర రాష్ట్రాల నుండి వచ్చి నివసిస్తూ వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల వివరాల నమోదు ప్రక్రియను కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రారంభించినట్లు కొత్తపల్లి ఇన్‌స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తెలిపారు.



పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో నేపాల్, బీహార్, ఉత్తరప్రదేశ్ తదితర ప్రాంతాల నుండి వచ్చి స్థానికంగా నివసిస్తున్న కార్మికుల వ్యక్తిగత వివరాలు, నివాస చిరునామాలు, ఉపాధి వివరాలను సేకరించి ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కొత్తపల్లి స్టేషన్ హౌస్ అధికారి ట్రైనీ ఐపిఎస్ సోహం సునిల్ మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందన కోసం వలస కార్మికుల వివరాల నమోదు ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యల్లో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని కార్మికులకు అవగాహన కల్పిస్తూ వారి వివరాలను నమోదు చేశారు.

# కరెంట్ షాక్‌తో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి అండగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఇస్రాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రాచాలపల్లి నరేష్ ( పెయింటర్) ఉరుకొండ మండలం ఉరుకొండ పేట గ్రామంలో గురువారం నాడు పెయింటింగ్ వేయడానికి వెళ్లి కరెంట్ షాక్ తో నరేష్ చనిపోవడం జరిగింది.ఇట్టి విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురు ప్రభాకర్ రెడ్డి మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ 3000/-వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. మరియు స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న శతాబ్ది టౌన్షిప్ ఎండి లింగరావు పల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 4000 వేల రూపాయలు స్థానిక నాయకుల ద్వారా మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు వెల్జాల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ నాయకులు అజీజ్ మృత దేహానికి పూల మల




వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం చెప్పి. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి 3000/- వేల రూపాయలు మృతుడి కుటుంబ సభ్యులకు మొత్తం 10,000/- రూపాయలు నాయకుల ద్వార అందించారు ఈ కార్యక్రమంలో వెల్జాల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ అజీజ్, నాయకులు వద్దే రాజు పులిజాల విష్ణు,ఆర్ శ్రీశైలం, ఆర్ సాయికిరణ్, ఆర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పాలీసెట్ ఎంట్రన్స్‌లో...విశ్వశాంతి విద్యార్థి స్టేట్ ఫస్ట్

- 120/120 మార్కులతో రాష్ట్రంలో మహబూబ్ అర్బాజ్ అలీకి ప్రథమ స్థానం.
- సత్తుపల్లి చరిత్రలో ఇదే మొదటిసారి.
- స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన మహబూబ్ అర్బాజ్ అలీ.
- అక్షిత న్యూస్ పేపర్ రిపోర్టర్ కూమారుడే రాష్ట్ర పాలిసెట్ ర్యాంకర్ మహ్మద్ మహబూబ్ అర్బాజ్ అలీ



**సత్తుపల్లి , అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి ఈనెల 13వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పాలీసెట్ ఎంట్రెన్స్ ఫలితాలు శనివారం వెలువడినాయి.సత్తుపల్లిలో

విశ్వశాంతి విద్యాలయం విద్యార్థి ఎండి. మహబూబ్ అర్బాజ్ అలీ 120/120 మార్కులతో రాష్ట్ర స్థాయిలోప్రథమ స్థానం సాధించాడు.పాలీసెట్ ఎంట్రన్స్ లో సత్తుపల్లి కి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ లభించడం ఇదే మొదటిసారి.

ఈ విద్యార్థి ఎంపీసీలో 30 / 30, ఫిజిక్స్ లో 30 / 30, గణితంలో 30 /30, కెమిస్ట్రీలో 30/30 మార్కులు ( మొత్తం 120/120) సాధించాడు. ఈ సందర్భంగా మహబూబ్ అర్బాజ్ అలీ ని సత్తుపల్లి ఎంఈవో యన్. రాజేశ్వరరావు అభినదించారు. ఈ సందర్భంగా అర్బాజ్ అలీ మాట్లాడుతూ...

సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ, తల్లిదండ్రలను గౌరవిస్తూ చదువుకోవడం వలన తనకు ఈ విజయం సాధ్యపడిందని ఈ సందర్భంగా అర్భజ్ అలీ అన్నారు. అర్బాజ్ అలీ తండ్రి అఫ్జల్ జర్నలిస్ట్(అక్షిత న్యూస్ రిపోర్టర్).

### పోటి పరీక్షలకు ప్రోత్సహించడం...

విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ... మార్కులు, ర్యాంకులు మాత్రమే ధ్యేయంగా కాకుండా తమ విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించేందుకు ప్రోత్సహించడం, విషయం పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

వారు చదువులో రాణించేందుకు ప్రణాళికా బద్దంగా విద్యాబోధన చేయడంతో పాటు ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుందన్నారు.

ఈ ప్రాంతంలో ఎక్కడ పోటీ పరీక్ష నిర్వహించినా తమ విద్యార్థులు పాల్గొనేటట్లుచేయడం జరుగుతుందని అన్నారు. ఫలితంగా పాల్గొన్న ప్రతి పరీక్షలో ఆశించిన ఫలితాలు లభిస్తున్నాయని అన్నారు. విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేస్తున్నారు. పాఠశాల యాజమాన్యం సత్యనారాయణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ విద్యార్థిని అభినందించారు.

# అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో నాలుగో శనివారం అన్నదాన కార్యక్రమం



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారాంత అన్నదాన కార్యక్రమంలో భాగంగా 4వ శనివారం అన్నదాన కార్య క్రమం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా అవసర మైన వారికి ప్రేమతో, సేవాభావంతో అన్నదానం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఏ ఆర్ పి టీమ్ సభ్యులు, ట్రస్ట్ ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ట్రస్ట్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# సిరిసిల్ల అప్పెరల్ పార్కులోని గార్మెంట్ కంనీలలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం పెంచిన కనీస వేతనాలను జూన్ 1 నుండి అమలు చేయాలి

### సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్

**రాజన్న సిరిసిల్ల, అక్షిత:** ప్రభుత్వం పెంచిన కనీస వేతనాలను సిరిసిల్ల అప్పెరల్ పార్కులోని గార్మెంట్ కంపెనీలలో పనిచేస్తున్న కార్మికులకు జూన్ 1 నుండి అమలు చేయాలని సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. శనివారం సిఐటియు ఆధ్వర్యం లో బివైనగర్ లోని అమృత్ లాల్ శుక్ల కార్మిక భవన్ సిఐటియు జిల్లా కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించి సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడారు. ఈ సందర్భంగా కోడం రమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక శాఖ పరిధిలోని పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలను నగర పరిధి , మున్సిపల్ పరిధి , గ్రామీణ పరిధి జోన్ ల వారీగా 4 కేటగిరీలుగా విభజించి 16,000 /- రూపాయల నుండి 20,000 /- రూపాయలుగా పెంచామని ప్రకటించారని పెంచిన వేతనాలు జూన్ 1 నుంచి అమలు అవుతాయని ప్రకటించారన్నారు.ప్రభుత్వం పెంచిన వేతనాలను జిల్లాలోని పెద్దూరు అప్పేరల్ పార్క్ లో ఉన్నటువంటి




గార్మెంట్ కంపెనీలలో పనిచేస్తున్న కార్మికులందరికీ రెండవ జోన్ మున్సిపల్ పరిధిలో పెరిగినటువంటి వేతనాలను కేటగిరిల వారీగా జూన్ 1 నుండి అమలు చేయాలని లేకుంటే సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సూరం పద్మ, జిందం కమలాకర్, దాసరి రూప, బింగి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆవుసలికుంట గ్రామంలో బాల్య వివాహాలు చేయమని ప్రతిజ్ఞ

### గ్రామ సర్పంచి మంగమ్మ

**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** లింగాల మండల పరిధిలోని ఆవుసలికుంట గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శనివారం ఉపాధి హామీ కూలీలచే బాల్య వివాహాలు మా గ్రామంలో జరగవని ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ సర్పంచి మంగమ్మా పాల్గొని మాట్లాడుతూ 18 సంవత్సరాలు లోపు ఆడ పిల్లలకు పెళ్లిళ్లు చేయడం




చట్టరీత్యా నేరమని.21 సంవత్సరాలు మగ పిల్లలకు పెళ్లిళ్లు చేయడం చట్టరిస్తే చట్టరిత నేరమని సూచించారు. గ్రామంలో ఎక్కడ కూడా బాల్యవివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరం వాడిని అరికట్టేందుకు కృషి చేద్దామని అన్నారు ఎవరైనా చేసిన జరిమానాతోపాటు జైలు శిక్ష కూడా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రయ్య ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేష్ గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# బీటెక్ ఫలితాలలో శ్రీ చైతన్య ప్రభంజనం

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** జెన్టియూ హైదరాబాద్ నిన్న విడుదల చేసిన చివరి సంవత్సర రెండవ సెమిస్టరు పరీక్ష ఫలితాలలో పొన్నెకల్లులోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థిని యశస్విని 9.6 ఎస్జిపిఏ లిఖిత్ సుజిత్ 9.4 ఎస్జిపిఏ ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ లో రాజేష్ గాయత్రి సౌమ్య 9.55 ఎస్జిపిఏ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విద్యార్థిని హేమలత 9.4 ఎస్జిపిఏతో యూనివర్సిటీ స్థాయిలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించారని, 9.0 ఎస్జిపిఏ కి పైన 78 మంది విద్యార్థులు ఫలితాలు సాధించారని చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ తెలిపారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ




అధ్యాపకులచే తయారు చేయబడిన ప్రాక్టికల్ తో కూడిన మైక్రో షెడ్యూల్ తో పాటు ప్రతి సబ్జెక్టుకు తరగతి బోధనతో పాటు ప్రాక్టికల్ కూడా నిర్వహించడం వలన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంలో దోహదపడిందని అన్నారు. ఈ ఫలితాలు యూనివర్సిటీ స్థాయిలోనే అత్యుత్తమ ఫలితాలని ఈ ఫలితాలు సాధించడంలో కృషి చేసిన అధ్యాపకులను విద్యార్థులని అభినందనలు తెలియజేశారు.

కళాశాల డైరెక్టర్ శ్రీ విద్య మాట్లాడుతూ ప్రపంచ స్థాయి సాంకేతికతను అందిస్తూ విద్యార్థుల ప్రతిభను వెలికితీయడమే మా లక్ష్యం. ఈ ఫలితాలు మా నాణ్యమైన బోధన మరియు ఫ్యాకల్టీ బృందం అందించిన నాణ్యమైన బోధన విద్యార్థుల అంకితభావం ఈ ఫలితాల వెనుక ప్రధాన కారణం నిదర్శనం అని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె లక్ష్మి నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు కృషి పట్టుదల సాధన ద్వారానే సాధ్యమవుతుందని అది మా విద్యార్థులకి కళాశాలలో జాయిన్ అయిన మొదటి రోజు నుంచే అవలంబించేలాగా ప్రణాళికలు సిద్ధం చేశామని విద్యార్థులు నిరంతరం సృజనాత్మకంగా క్రమశిక్షణతో పాఠాలు నేర్చుకోవడం వల్లే ఈ ప్రతిభ సాధ్యమైంది. భవిష్యత్తులో కూడా ఇలాగే మెరుగైన ఫలితాలు సాధించాలనే ఆకాంక్షిస్తున్నామ అని అన్నారు. కళాశాల అకాడమిక్ డీన్ డాక్టర్ సుదర్శన మాట్లాడుతూ మెరుగైన ఫలితాలు సాధించడంలో విద్యార్థుల పాత్ర ఎంత కీలకమో అధ్యాపకుల పాత్ర కూడా అంతే ఉంటుందని సిలబస్‌లో వస్తున్న మార్పులకు అనుగుణంగా అధ్యాపకులను ఎప్పటికప్పుడు నిష్టాతులైన నిపుణులతో శిక్షణ ఇస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి,ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్ వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ జ్యోతి డాక్టర్ చార్యులు డాక్టర్ ప్రణతి సురేష్ కుమార్ పాల్గొన్నారు.